నవతెలంగాణ
మహబూబ్‌నగర్
గురువారం 24 ఆగస్టు 2023

చందమామ అందిన రోజు..



నవ తెలంగాణ మహబూబ్ నగర్

చంద్రయాన్-3 విజయవంతం అవధుల్లేని ఆనందం కలిగించిందని జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మన దేశానికి చందమామ అందిన రోజుని తీసుకొచ్చి సరికొత్త చరిత్ర సృష్టించింది ఇస్రో. తొలిసారిగా చంద్రుడి దక్షిణ ధ్రువంపై భారతదేశం విక్రమ్ ల్యాండర్ దింపి నవశకానికి నాంది పలికింది. ఈ అద్భుతమైన విజయానికి కారకులైన ఇస్రో శాస్త్రవేత్తలకు, భాగస్వాములైన అందరికీ అభినందనలు అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి నందన్ రెడ్డి ఐఐటి నీట్ అకాడమీ ఇంచార్జ్ పావని అధ్యాపకులు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో ఘనంగా బోనాల పండగ



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో బుధవారం పోచమ్మ బోనాలను మహిళలు ఘనంగా నిర్వహి ంచారు. పోతురాజు వేషాలతో గల్లి,గల్లి తిరుగు కుంటూ ఆనందంగా మొదటి రోజు నిర్వహించారు. కార్యక్ర మంలో సర్పంచి, వార్డు సభ్యులు, ప్రజలు తదిత రులు పాల్గొన్నారు.

పాలమూరు రంగారెడ్డికి

ముహూర్తం ఖరారు

- ఈ నెల 31న మొదటి పంపు ప్రారంభం
- రెండో పంపు సెప్టెంబర్ 15న
- 9 ఏండ్ల తర్వాత పథకానికి మోక్షం
- అతి గతి లేని రెండో ఫేజ్

ఎట్టకేలకు పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ద్వారా నీటిని వదలడానికి ముహూర్తం ఖరారైంది. సాంకేతిక సమస్యలు ఏవి తలెత్తకపోతే ఈనెల 31న మొదటి మోటారు సెప్టెంబర్ 17న రెండో మోటార్ ద్వారా నీటిని వదిలే అవకాశాలున్నాయి. అనేక ఆటుపోట్లు ఎదుర్కొని తొమ్మిది సంవత్సరాలుగా ఎప్పుడూ ఎక్కడా అని ఎదురు చూసిన పథకం ఎట్టకేలకు ప్రారంభానికి సిద్ధమవ్వడంతో జిల్లా రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తున్నారు.







నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నీటిని ఎత్తిపోసేందుకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక కార్యదర్శి స్మితా సబర్వాల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడంతో లిప్టు ప్రారంభ పనులు చకచకా జరుగుతున్నాయి.

కృష్ణానది పరివాహక ప్రాంతంలో గల నార్లాపూర్ వద్ద నిర్మాణంలో ఉన్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం.. మొదటి లిప్టు పనులను ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లతో కలిసి ఆమె పరిశీలించి అధికారులతో సమావేశం అయ్యారు.

ఆగస్ట్ 31న తేదీ నుంచి విడతల వారీగా నార్లాపూర్, ఎదుల, వట్టెం లిఫ్ట్‌ల వద్ద మోటర్లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 15న మొదటి పంపు, సెప్టెంబర్ 25వ తేదీన రెండోవ పంపు ద్వారా నీటిని ఎత్తిపోయాలన్న లక్ష్యంతో ముందుకు పోవాలన్నారు. మూడు రిజర్వాయర్ల పరిధిలో విడతల వారీగా నీటి విడుదలకుమూడు లిప్టులకు సంబంధించి ఒక్కో లిప్టు వద్ద రెండు మోటార్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. నార్లాపూర్ లోని మొదటి లిఫ్ట్ వద్ద పంపింగ్ మెయిన్, స్విచ్ బోర్డ్, మోటర్లను బిగించే వద్ద జరుగుతున్న పనులను ఆమె పరిశీలించి, అధికారులతో ఎంత సమయం పడుతుందో అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక పరమైన అంశాలను త్వరితగతిన పూర్తి చేసుకొని ఎలాంటి సమస్యలు లేకుండా డ్రై రన్ కు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు.ప్రాజెక్టు వద్ద జరుగుతున్న విద్యుత్ సబ్ స్టేషన్, స్విచ్ యార్డ్ లను స్మితా సబర్వాల్ పరిశీలించారు.

9 ఏండ్ల తర్వాత మోక్షం

అనేక ఆటుపోట్లను ఎదుర్కొని ప్రారంభ దశకు చేరుకున్న పాలమూరు రంగారెడ్డి పూతల పథకం సాంకేతి సమస్యలు లేకపోతే ఈనెల 31న ప్రయోగాత్మకంగా ప్రారంభించే అవకాశాలున్నాయి. రాజకీయ గ్రహణమే గాక కోర్టు తీర్పులు కూడా అనుకూలంగా లేకపోవడం వల్ల ప్రాజెక్టు పనులు నత్తను తలపించాయి.మూడు సంవత్స రాలలో పూర్తి కావాల్సిన ఈ లిప్టు 9 సంవత్సరాలు పట్టింది. ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక కార్యదర్శి స్మితా సబర్వాల్ ప్రాజెక్టును పరిశీలించి ప్రారంభం చేస్తామని చెప్పడంతో చిక్కులు తొలగినట్లు అయింది. భూ సేకరణ కోర్టు చిక్కులు బాధితుల అడ్డగింపులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. అధికారిక లెక్కల ప్రకారం 20 ఎకరాలకు పైగా భూసేకరణ చేయాల్సి ఉంది. రెండో ఫేజులో భాగంగా లక్ష్మీదేవి పల్లిపై ఇంకా ఇంకా నిర్దిష్టమైన ప్రకటన చేయలేదు. ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పట్ల ఒక నిర్ణయానికి రావడం పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



అసెంబ్లీ సీటుకు సంజీవ్ ముదిరాజ్ దరఖాస్తు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు సంజీవ్ ముదిరాజ్ దరఖాస్తు చేసుకున్నారు. బుధవారం హైదరాబాదులోని గాంధీ భవనంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డికి దరఖాస్తు అందించారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తాదని, పార్టీ నాయకులు కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్షాలు లేక రైతుల గోస



నవ తెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలోని కొర్ర తండా గ్రామపంచాయతీలో గల బదిలీ తాండలో రైతులు ఆవేదన అప్పులు చేసి లక్షల కొద్ది పెట్టుబడి పెట్టి వ్యవసాయ పొలము సాగు చేసి వివిధ రకాల పంటలు వేశామని రైతులు జేమ్లా నాయక్, గోప్య నాయక్, సింగ్యా నాయక్, దేవుజా నాయక్, గన్యా నాయక్ అన్నారు. బుధవారం పంట చేనులో నిలబడి నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కజొన్న, జొన్న, కంది, పత్తి పంటలు వేశామన్నారు. వీటిలో ఏ ఒక్క పంట అయినా చేతికి రాలేదన్నారు. ఆశతో పంటలు వేశాం, కానీ దాదాపు నెల రోజులుగా వర్షాలు కురవకపోవడంతో ఉన్న అన్ని పంటలు ఎండిపోయాయని ఆవేద వ్యక్తం చేశారు. ఇప్పుడు వర్షాలు కురిసిన పంటలు చేతికి అందని స్థితిలో ఉన్నాయన్నారు. కావున ప్రభుత్వం చొరవ తీసుకొని పంట నష్టపరిహారం కింద ఆర్థిక సహకారం అందించాలని వారు కొరారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకే:ఎస్సై

నవతెలంగాణ-గండీడ్

మద్యం సేవించి పట్టుబడిన వ్యక్తికి రెండు వేల జరిమానా మూడు రోజుల జైలుశిక్ష విధించిన ఘటన మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ లోచోటు చేసుకున్నది.డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన వ్యక్తిని బుధవారం జిల్లా మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా జడ్జి డి.నిర్మల రెండు వేల జరిమానా ,మూడు రోజుల జైలు శిక్ష విధించారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్సై డి.సురేష్ తెలిపారు.

59వ రోజుకు చేరిన స్కూల్ స్వీపర్ల సమ్మె



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

స్కూల్ స్వీపర్లు తమ సమస్యలు పరిష్కరించాలని బహుజన సమాజ్ పార్టీ జడ్చర్ల కన్వీనర్ శివకుమార్ అన్నారు. బుధవారం ధర్నా చౌక్ లో జరిగిన సమ్మె 59 రోజులకు చేరింది. బహుజన సమాజ్ పార్టీ జడ్చర్ల కన్వీనర్ శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల స్కూల్ సీపర్లు చేస్తుంటే పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు నెలకు 1623 రూపాయలు మరికొందరికి 4000 రూపాయలు వారి కుటుంబం ఎలా గడుస్తాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు వారికి కనీస వేతనం 27,000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యమాల్లో పనిచేసిన స్వీపర్లను పట్టించుకోవడంలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేయని ఎమ్మెల్యేలకుమంత్రి పదవులు దచ్చావిగాని స్కూల్ స్వీపర్రు ఉద్యమంలో పాల్గొంటే వాళ్ల రాతలు మారలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్ల కనీస వేతనం 27,000 ఇవ్వాలని చనిపోయిన కుటుంబంలో వాళ్ళ వారసులకు ఉద్యోగ ఇవ్వాలని రిటైర్మెంట్ అయిన స్వీపర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలన్నారు. పదివేల 500 పెంచి నివ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలగౌడ్ జిల్లా అధ్యక్షులు చంద్రాయుడు, కోశాధికారి బాలరాజు, భీమమ్మ జయమ్మ, వెంకటమ్మ, ఆనందు, ఈశ్వరప్ప, జమీర్, భాష, నర్సింలు, అరుణ, నాగయ్య, ఇస్తారయ్య తదితరులు పాల్గొన్నారు

పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలి

- వనపర్తి ఏఎల్ఓ గారికి వినతి
- 1948 చట్టాన్ని సవరించాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు

నవతెలంగాణ- వనపర్తి

వ్యవసాయ కూలీలకు 1948 చట్టాన్ని సవరించి పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు అన్నారు.జిల్లా కేంద్రంలో లేబర్ కార్యాలయంలోని ఏఎల్ఓ కి వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు 1948 చట్టాన్ని సవరించి పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలన్నారు. సంక్షేమ పథకాలతో పాటు కూలీల రెక్కల కష్ట శ్రమకు తగ్గ ఫలితంగా కూలి రేట్లు పెంచి వారిని ఆర్థికంగా బలోపేతం కావడానికి చేసినప్పుడే, ఆ కుటుంబాలు కూలి నుంచి విముక్తి అవుతూ ఆర్థికంగా బలపడే అవకాశాలున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఓసారి పెరిగిన ధరలకు కొత్త జీవోను తీసుకువచ్చేది.కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకా,తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అధికారంలో ఉండి తిరోగమన పద్ధతిలో 1948 చట్టాన్ని సవరించి రెండు సంవత్సరాలకోసారి కాకుండా ఐదు సంవత్సరాలకు ఒకసారి కూలి రేట్ల పెంపుదల జీవోను తీసుకొచ్చేటట్టుగా చట్టానికి మార్పులు చేసిందన్నారు. అయినా ఈ రెండు దపాలలో(10 సంవత్సరాలలో) ఒక్కసారి కూడా 1948 ప్రకారంగా కూలి రేట్లు పెంచినట్టుగా జీవో తీసుకురాలేదన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన నిత్యవసర ధరలను మోస్తున్న వ్యవసాయ కూలీలకు 1948 చట్టం ప్రకారంగా కంటిన్యూగా పనులను కల్పించి, రోజు కూలి రెగ్యులర్‌గా కనీసం 600 రూపాయల కూలి ఉండేటట్టుగా జీవోను తక్షణమే తీసుకురావాలని కొరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కేశవులు, కుర్మయ్య, కృష్ణయ్య ,తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల విద్యార్థులచే మెడికల్ షాపులో అమ్మకాలు

నవతెలంగాణ-మహమ్మదాబాద్

ఓవైపు ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై తగిన శ్రద్ధ తీసుకుంటుంటే,మరోవైపుఆరోగ్యం పట్ల కొందరు నిర్లక్ష్యం వ్యవహరిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. మెడికల్ షాప్ లో పనిచేయాలంటే విద్యార్హత ఖచ్చితంగా బీఫార్మసీ ఉండాలి, లేదా అనుభవం అన్న ఉండాలి. చిన్నపిల్లలకు ఎలాంటి విద్యార్హత లేకుండానే మందుల అమ్మకాలు. మండల కేంద్రం లోని "మనీ...చిన్నపిల్లల వైద్యశాలలో అనేకమంది ప్రజలు తమ పిల్లలకు వైద్యం చేయించుకోవడానికి తరచుగా వస్తుంటారు..దీంతోపెద్దవాళ్లు చిన్న ఆరోగ్య సమస్యలకు వచ్చిన ఇక్కడికే చికిత్సలు తీసుకునేవారు. ఈ వైద్యశాలకు సంబంధించిన పక్కనే ఉన్న తిరుమల మెడికల్ షాప్ సంబంధిత డాక్టర్...బంధువులచే నడుపుతుండగా మెడికల్ షాప్ యజమాని నిర్లక్ష్యంతో మెడికల్ షాప్ యజమాని కుమారుడు 7వ తరగతి చదువుకుంటూ సాయంత్రం సమయంలో మెడికల్ షాప్ లోకి వచ్చి రోగులకు మందులు అమ్ముతున్నాడు... అతనితో పాటు 10వ తరగతి చదువుతున్న మరో బాలుడు కూడా అందులోనే పని చేస్తున్నాడు. మంగళవారం రాత్రి ఆసుపత్రికి వచ్చిన రోగులకు మెడికల్ షాప్ లో అందులో అమ్మి వాటికి అయిన బిల్లులు సైతం వారి ఇష్టం వచ్చినట్లు బిల్లులు తీసుకోవడం అనుమానం వచ్చి గ్రామస్తులకు సమాచారం అందించారు. మెడికల్ షాపు మెయిన్ రోడ్డు కు ఉండడంతో ఎవరి నోట చూసిన చిన్నపిల్లలచే మందులు అమ్మడమేందని పలువురు వాపో తున్నారు. ఇంత చిన్న పిల్లలకు ఎలాంటి అనుభవం లేకుండా మందులు అమ్మేస్తున్న షాపు యజమానిపై వైద్యాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. చదివే విద్యార్థులచే మందులు విక్రయిస్తే ఆస్పత్రికి వచ్చిన రోగులకు జరగడానికి జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు.మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మెడికల్ షాప్ లో విద్యార్థులే మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

'2వ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేసేంత వరకు పోరాటం ఆగదు '

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఆరోగ్యశాఖలో 16 సంవత్సరాలుగా పనిచేస్తున్న 2 వ రెగ్యులర్ చేసే వరకు మా పోరాటం ఆగదని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామ్మోహన్ తెలిపారు. బుధవారం టీటీడీ కల్యాణ మండపం ముందు జరిగిన సమ్మెలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 5500మంది సెకెండ్ ఏఎన్ఎంలు గ్రామాల్లో పని చేస్తున్న ప్రభుత్వం రెగ్యులర్ చేయడం లేదని వారు ఆరోపించారు. నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని వారు కోరారు., రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలలో అన్ని రకాల పనులు చేస్తారని, 32 రికార్డ్స్ లను ఆన్‌లైన్‌లో చేస్తూ 24 గంటల పని చేస్తూ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చర్చల పేరు కాలయాపన చేస్తున్నదు వల్ల ప్రజలకు త్రివమైన ఇ బ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాకాల సిజన్ కావడం వల్ల గ్రామీణ ప్రాంతం లో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలి ప్రజలు త్రివ్రమైన ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా నిమ్మ కు నీరు ఎత్తినట్టు వ్యవహ రిస్తుందన్నారు. .రాష్ట్ర ప్రభుత్వం ఏ పథకం ప్రవేశ పెట్టిన గ్రామ స్థాయిలో అనేక ఇబ్బందు లను ఓర్చుకొని ,రాష్ట్ర ప్రభుత్వం పేరు ప్రతిష్ట లు ఓర్చుకొని పని చేయడం చేస్తారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం గుర్తించక పోవడం చాలా బాధ కరమైన విషయన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి మంజుల, సహాయ కార్యదర్శకురాలు :ఎల్లమ్మ ,జ్యోతి రేణుక అనురాధ , స్వర్ణలత, చెన్నమ్మ, లక్ష్మి , పుష్ప, పద్మ రమాదేవి సునీత, బాగ్యవతి, జానకమ్మ, అనురాధ, అననాథమ్మ, లక్ష్మమ్మ, మంజుల, శోభ , కొండమ్మ, కవిత, నిర్మల, పుష్పకఎల్లమ్మ ,జ్యోతి రేణుక అనూధ , స్వర్ణలత, చెన్నమ్మ, లక్ష్మి , పుష్ప, పద్మ, రమాదేవి సునీత, బాగ్యవతి, జానకమ్మ అనురాధ, అనానతమ్మ, లక్ష్మమ్మ మంజుల, శోభ, కవిత, నిర్మల, పుష్ప, అసిప,వసుంధర, బాలేశ్వరి పుష్పలత, ఇంద్ర, రజిత, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



దుంపాయి కుంటలోనీ ప్లాట్ల హద్దులు చూపాలి

- సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్
- అమరచింత మున్సిపల్ కేంద్రంలో కొత్త బస్టాండ్ నుంచి ప్రదర్శన
- తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అమరచింతలోని దుంపాయి కుంటలోనీ ప్లాట్ల హద్దులు చూపాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అమరచింత మున్సిపల్ కేంద్రంలో కొత్త బస్టాండ్ నుంచి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు.తహసీల్దార్ చాంద్ భాషాకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది మొత్తంగా దుంపాయికుంటలో గుడిసెలు వేసుకొని పోరాటం కొనసాగిస్తున్న అధికారుల నిర్లక్ష్యం వల్ల సమస్య పరిష్కారం కావడం లేదని విమర్శించారు. వెంటనే ఆ స్థలంలో సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేసి పేదలందరికీ పొజిషన్ చూపించాలని డిమాండ్ చేశారు. పేదలు పోరాటాలు నిర్వహిస్తున్న ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. తహసీల్దార్ చాంద్ భాషాకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మార్వో స్పందించి మాట్లాడుతూ గురువారం గుడిసెలు వేసుకున్న స్థలాలను సందర్శించి అక్కడ గుడిసెలు వేసుకున్న వారందరినీ కలిపి సర్వే చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మహమూదు, మున్సిపల్ వైఫ్ చైర్మన్ గోపి,సీపీఐ(ఎం) జిల్లా నాయకులు. వెంకటేష్ ,రమేష్,రాజు,మండల నాయకులు అజయ్, నాయకురాలు అనంతమ్మ, నాయకులు బుచ్చన్న, శ్యాంసుందర్,రాఘవేంద్ర, శ్రీనివాసులు. రవికుమార్, తిరుమల, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

'ముదిరాజులందరూ ఐక్యం కావాలి '

నవతెంగాణ - వనపర్తి

రాబోయే కాలంలో కాంగ్రెస్‌కు అండగా ముదిరాజులందరూ ఐక్యం కావాలని కాంగ్రెస్ పార్టీ మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య ఆధ్వర్యంలో ప్రెస్ మీట్‌ఓ మాట్లాడుతూ మనం తెలంగాణ తెచ్చుకున్నది సామాజిక న్యాయం జరగాలని కానీ రేపు జరగబోయే డిసెంబర్ లో జరిగే అసెంబ్లీ సీట్ల ప్రకటనలో కేసీఆర్ 115 జంబో అసెంబ్లీ సీట్లను ప్రకటించారని ఆరోపించారు. ముదిరాజులకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ముదిరాజులు తెలంగాణ రాష్ట్రంలోనే జనాభా 20శాతం ముదిరాజులు ఉన్నారన్నారు. సీఎంకు మనఓటుతో ముదిరాజుల సత్తా ఏంటో చూపించాలన్నారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అండగా ముదిరాజుల అందరూ కూడా ఐక్యం కావాలన్నారు. అదేవిధంగా ఈరోజు ముదిరాజులు అన్ని రంగంలో వెనకబడి ఉన్నారు. కానీ ఎక్కడ కూడా కేసీఆర్, ఈటెల రాజేంద్ర పై ఉండే కోపంతోటి ఆయన అణచివేసే విధంగా రాష్ట్రంలో ఉన్న ముదిరాజులపై అందరినీ కూడా అవమానించిండు కాబట్టి దీనికి కేసిఆర్ కూడా బే శరత్ గా క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి ముదిరాజ్ ,మత్స్యకార జిల్లా వైస్ చైర్మన్ నరేందర్ ,రాగి వేణు ,కౌన్సిలర్ సుమిత్ర ,యాదగిరి, అబ్దుల్లా ,జి రవీందర్, వెంకటేష్ ,పిట్టల శ్రీను, వనపర్తి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాగి అక్షయ్, సందీప్, ముదిరాజ్ లు పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించడంలో బీఎల్ఓల పాత్ర కీలకం

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ- వనపర్తి



ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావాల్సిన అవసరం ఉందని తప్పులు లేని ఓటర్ల జాబితా సిద్ధం చేయడంలో బూత్ లెవల్ అధికరులతో పాటు ఈ ప్రక్రియలో పాల్గొనే ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వనపర్తి నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, బిఎల్ఓ లు, బిఎల్ఓ సూపర్వైజర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటు ద్వారానే స్వేచ్ఛ హక్కులు పొందగలుగుతున్నామని అలాంటి హక్కు కల్పించడానికి బిఎల్వోలు కీలకమైన బాధ్యత పోషిస్తున్నారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో అవసరమైన మార్పులు చేర్పులు చేయటానికి సూచించిన ఫారం -7, 8 లో దరఖాస్తులు తీసుకొని వాటిని పరిశీలించి సరైన నమోదు చేయాలని సూచించారు. ఓటరు జాబితాలో గల పేర్లు తప్పుగా నమోదయి ఉంటే ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. పిడబ్ల్యూ డి గా జాబితాలో నమోదైతేనే ఇంటి వద్ద ఓటు వేసే అవకాశం ఉంటుందని సూచించారు. ఓటరు జాబితాలో ముఖ్యమైన వారి ఓట్లు తప్పుగా నమోదు కాకుండా సరిచేయాలని సూచించారు. ఆగస్టు 26, 27 తేదీలలో సెప్టెంబర్ 2, 3 తేదీలలో ఆయా పోలింగ్ స్టేషన్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బిఎల్వోలు దరఖాస్తులు తీసుకోవాలని ఆ తర్వాత ఆర్డీవో లకు నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఓట్లు తొలగించేందుకు, మార్పు చేర్పుల కొరకు వచ్చే అర్జీలు జాగ్రత్తగా గమనించాలని తప్పుగా చేసే అర్జీలను గుర్తించాలని తెలిపారు. ఓకే ఇంటి నెంబర్ తో ఆరు కన్నా ఎక్కువ ఓట్లు నమోదైనా, ఇంటి నెంబరు తప్పుగా నమోదైన అసలు లేకపోయినా ఇంటింటి సర్వేలు చేసి సరిచేయాలని ఆదేశించారు.ఓటర్ శాతం పెంచేందుకు జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల వద్దకు వెళ్లి అక్కడ సమాచారం తీసుకొని ప్రతి ఒక్కరికి ఓటు నమోదు చేయించాల్సిన బాధ్యత బి ఎల్ ఓ ల పై ఉందన్నారు. కాలేజీ చదువులు మానేసి ఇతర పనులకు వెళ్లేవారు, వివాహం వల్ల గ్రామానికి వచ్చే 18 సంవత్సరాలు దాటిన నూతన ఓటర్లను గుర్తించాలి. 80సంవత్సరాలు దాటిన ఓటర్లను, ట్రాన్స్ జెండర్ లను, పిడబ్ల్యుడి ఓటర్లను గుర్తించడంలో నిర్లక్ష్యం చేయరాదని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ జియో కోఆర్డినేట్స్ సరిగ్గా నమోదు అయ్యేటట్టు సూపర్వైజర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్ల జాబితా ముఖపత్రం లో ఎలాంటి తప్పులు లేకుండా అన్ని వివరాలు క్షుణ్ణంగా పరిశీలించి సరిచేయాలని సూచించారు. రెండో పేజీలో ఉండే నర్సరీ నక్ష గూగుల్ మ్యాప్ పిఎస్ భవనము మ్యాపులు శుక్రవారం వరకు సరి చేయాలని ఏ ఈ ఆర్ వో లు చర్యలు తీసుకోవాలి. కొత్తగా ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లో ఇతర పోలింగ్ స్టేషన్లో ఓటర్లు నమోదు అయినప్పుడు వాటిని గుర్తించి సరిచేయాలని కోరారు. గోపాల్ పేట మండలం పోలికపాడు గ్రామానికి చెందిన కొన్ని ఓట్లు తాడిపర్తి పోలింగ్ స్టేషన్లో నమోదు అయినట్లు ఉంటే సరి చేయాలన్నారు. ఇలాంటి విషయాల్లో వనపర్తి ఆర్డిఓ ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి మండలంలో సమీక్ష నిర్వహించి సరిచేయాలని ఆదేశించారు. బిఎల్ఓ సూపర్వైజర్లు ప్రతి ఓటును తనిఖీ చేయాలని ఈ ఆర్ ఓ ఏఈఆర్ఓ లు కూడా జాబితా పరిశీలించాలని చెప్పారు. సరైన ఆధారాలు లేకుండా చేసే అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి తిరస్కరించాలని సూచించారు. ఎస్.ఎస్. ఆర్ కు సంబంధించి కలెక్టరేట్లో సెల్ ఏర్పాటు చేసి రోజుకు రెండుసార్లు తనకు రిపోర్ట్ ఇవ్వాలని సిసెక్షన్ తహసీల్దారును ఆదేశించారు.ఓటరు జాబితా నందు ఎలాంటి పొరపాట్లు జరిగిన సంబంధితులపై ఆర్పియాక్టు ప్రకారం చర్యలు తీసుకోవడానికి వెనకాడమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పద్మావతి అదనపు కలెక్టర్ ఎస్ తిరుపతిరావు,ఎలక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, వనపర్తి నియోజకవర్గం తాసిల్దారులు, నాయబ్ తహసీల్దారులు, బిఎల్వోలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించాలి : కలెక్టర్



వనపర్తి : విద్యార్థులలో దాగిన ప్రతిభను గుర్తించి వాటిని వెలికితీసే విధంగా ఉపాధ్యాయుల బోధన ఉండాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం ఉదయం వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉన్నతి, లక్ష్య కార్యక్రమాల పై హెడ్మాస్టర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. శిక్షణ శిబిరాన్ని పరిశీలించి శిక్షణ జరుగుచున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లో ఒక ప్రతిభ దాగి ఉంటుందని ఆ ప్రతిభను గుర్తించి వాటిని సానుపట్టే విధంగా ఉపాధ్యాయులు తమ బోధనా ఎద్ధతులు మార్చుకోవాలని సూచించారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు వారి విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఉన్నతి అనే నూతన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 10 వ తరగతి విద్యార్థులకు లక్ష్యా అనే కార్యక్రమం ద్వారా మరింత ఖచ్చితత్వంతో లక్ష్యానికి చేరుకునే విధంగా ప్రభుత్వం ద్వారా చేపట్టడం జరిగిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా బోధనా పద్ధతులు మారాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుచున్న పరిణామాలు, మార్పులను ఉదాహరణ చూపిస్తూ విద్యాభ్యాసం జరగాలని అప్పుడే విద్యార్థులకు ఐ-క్యు పవర్ పెరుగు తుందన్నారు. ఇప్పుడు ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని విద్యార్థుల్లో గుణాత్మక విద్యను పెంచేవిధంగా కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులును సూచించారు.

గ్రామాలు అబివృద్ధి చెందాలి : అదనపుకలెక్టర్



మదనాపురం: అవకతవకలు లేకుండా గ్రామాలు అభివృద్ధి చెందేటట్లు కృషి చేయాలని వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ తిరుపతి రావ్ అన్నారు. మదనాపురం మండలంలోని గోవిందహళ్లి, నెల్విడి, నర్సింగపురం, కొన్నూర్, ద్వారకనగరం గ్రామాలలో బుధవారం అధికారులతో కలిసి పర్యటిం చారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరిగిన అభివృద్ధితో పాటు పంచాయతీ కార్యాలయాల్లో రికార్డులను పరిశీలించారు. కార్మికుల జీతాలు, బిల్లులు, సీజనల్ వ్యాధులు, దోమల బారిన పడకుండా ఫాగింగ్, స్ప్రేయింగ్, మంచి నీటి సరఫరా ఏర్పాట్లపై పంచాయతీ కార్యదర్శులను అడిగారు .డ్రైనేజీలు, సీసీ రోడ్లు శుభ్రంగా ఉండాలన్నారు. ప్రజలకు ఇచ్చే బర్త్, డెత్ సర్టిఫికెట్లు సక్రమంగా ఉండాలని సూచించారు. గ్రామ పంచాయతీలోని గ్రీన్ బడ్జెట్‌ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. అనంతరం ప్రభుత్వ భవనాలలో రికార్డులను చూశారు. నర్సరీల్లోని చెట్లను, పల్లె ప్రకృతి వనాలను సందర్శించి పలు సూచనలు కల్పించారు. కార్యక్రమంలో డీపీఓ సురేష్ కుమార్, ఎంపీడీఓ నాగేందర్, అటవి శాఖ సెక్షన్ ఆఫీసర్ ప్రశాంత్ రెడ్డి, ఎంపీఓ పుష్ప, పంచాయతీ కార్యదర్శులు మహేందర్, భార్గవి, బాను ప్రకాష్, శ్రీరాములు, రాజకుమారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థికసాయం



ఆత్మకూరు : ఆత్మకూరు, అమర చింత పట్టణాలలో జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తూ మరణించిన కుటుంబాలకు బుధవారం హైదరాబాదులోని టూరిజం ప్లాటాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధిత కుటుంబం సభ్యులకు ప్రెస్ అకాడమీ అల్లం నారాయణ ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అమరచిత పట్టణానికి చెందిన సయ్యద్, ఆత్మకూరు పట్టణానికి చెందిన ఇన్ స్టూడియో విలేకరి శ్రీనివాసులు మరణించడం జరిగింది.వారి కుటుంబ సభ్యులకు ప్రెస్ అకాడమీ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వివిధ దినపత్రికల విలేకరులు ప్రెస్ అకాడమీ వారికి ధన్యవాదాలు తెలిపారు.

మంత్రితోనే జిల్లా అభివృద్ధి : మండల నాయకులు



మదనాపురం : వనపర్తి జిల్లా అబివృద్ధి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ద్వారానే సాధ్యమైందని జిల్లా రైతు బంధు సభ్యులు కారెడ్డి రవిందర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాల్లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మదనాపురం బీఆర్ఎస్ నాయకులతో కలిసి మంత్రిని కలిశారు. సీఎం కేసీఆర్ చొరవతో వనపర్తి అసెంబ్లీలో ఎంఎల్ఏగా పోటీ చేసేందుకు మరోసారి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి అవకాశం వచ్చినందుకు శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు. ఎందరో మంత్రులు పదవులు అనుభవించారు కానీ జిల్లా ప్రాముఖ్యతను రాష్ట్ర స్థాయిలో చాటలేదన్నారు.తెలంగాణ ఏర్పడ్డాక ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా, వనపర్తి శాసనసభ్యులుగా ఉంటూ జిల్లాకు వరాలను కురిపించి అబివృద్ధిని సాధికారత చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. మదనాపురంని మండలంగా ఏర్పాటు చేసి అభివృద్ధిలో ప్రత్యేక చొరవ చూపిస్తూ ముందుకు నడుపుతున్నారని సూచించారు. రైతుల కంట్లో వెలు గులు నింపేందుకు కరువు నేలకు నీటిని మళ్లించిన జల సాధకుడు నిరంజ న్‌రెడ్డిఅని వెల్లడించారు.ఆయన పట్ల మంచి ఆశీసులు ఉండాలని ప్రజలం దరినీ కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, సీనియర్ నాయకులు నాగన్న యాదవ్,దేశీ వెంకటేష్,పెంటయ్య పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన



వనపర్తి : మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రంవారు బుధవారం స్కాలర్స్ జూనియర్ కళాశాల వనపర్తిలో విద్యార్థులకు ఫోక్సో చట్టం, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహ చట్టాల పై అవగాహన కల్పించారు. అదేవిధంగా గాంధీ చౌక్ లోని మహిళ డొమెస్టిక్ వర్కర్స్ కి మహిళా సాధికారత, గృహహింస, వరకట్న నిషేధ చట్టాలపై, పిల్లల్ని పెంచే విధానంలో తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాధ్యతలు, పనిచేసే ప్రదేశంలో మహిళలు ఎదుర్కొంటున్న మానసిక,శారీరక హింసలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీ హెచ్ ఈ డబ్ల్యు కోఆర్డినేటర్ భాస్కర్, జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి , మహిళలు విద్యార్థినులు పాల్గొన్నారు.

చంద్రయాన్ -3 విజయవంతంపై మంత్రి హర్షం

వనపర్తి: శాస్త్ర, సాంకేతిక రంగాలలో భారతదేశం దూసుకెళుందనడానికి నిదర్శనం చంద్రయాన్ 3 విజయవంతం కావడం అని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. భారతదేశ చరిత్రలో ఇదొక అద్భుతఘట్టమని, ఈ విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



వనపర్తి : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో ఉగ్లం తిరుమల్ అధ్వర్యంలో వనపర్తి పట్టణం బీఆర్ఎస్ పార్టీ మంత్రి నిరంజన్ రెడ్డి పరిపాలనవలన ఎంతో వైభవంగా అభివృద్ధి చెందిందని అందులో భాగస్వాములం కావాలనే ఉద్దేశంతోనే బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు బాదేగౌని నరేష్ గౌడ్ రిటైర్డ్ ఆర్టీసీ హెడ్ గార్డ్ ఎం సత్యనారాయణ సంద వెంకటేష్ (కడుకుంట్ల) రిటైర్డ్ వెటర్నరీ సూపర్డెంట్ గాండ్ల బాలరాజ్ ప్యార్సాని పెద్దయ్య బి.నీలవేణి శివ లీల డి కృష్ణవేణి నిర్మల శంకర్ లింగంలు చేరినట్లు తెలిపారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం

నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత పట్టణంలో పాత బస్టాండ్ దగ్గర కేసీఆర్ , ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పాలాభిషేకం చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. వికలా ంగులకు 4016 రూపాయలు పంపిణీకి శ్రీకారం చుట్టిన సందర్భంగా పాలాభిషేకం చేసిననట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నర్సింలు గౌడ్, టిఆర్ఎస్ కార్యదర్శి చిన్నబాలరాజు ,వికలాంగులు పాల్గొన్నారు.

మూడోసారి ముచ్చటగా కేసీఆర్ సర్కార్

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్రంలో మూడోసారి ముచ్చటగా కేసీఆర్ సర్కారు వస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి మంత్రి క్యాంపు కార్యాలయంలో 187 మందికి రూ.61 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసి, 19 మందికి కారుణ్య నియామక పత్రాలను రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యం రాష్ట్రంలో నాలుగున్నర కోట్ల జనాభాలో 9.60 లక్షల మంది ఉద్యోగులు ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వ పథకాలు మిషన్ భగీరథ కింద ఇంటింటికీ నల్లా నీళ్లు, 24 గంటల కరంటు, ఆసరా ఫించన్లు, కేసీఆర్, న్యూట్రిషన్ కిట్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అన్నీ పార్టీలకు అతీతంగా అమలు అంగన్ వాడీల పనిని గుర్తించే జీతాల పెంపు అంగన్ వాడీ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివి అన్నారు. అంగన్ వాడీల సమస్యలు పరిష్కరిస్తాం మానవీయ కోణంలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కేసీఆర్ నాయకత్వంలోనే ఇవన్నీ సాధ్యం అవుతాయి పదేళ్ల క్రితం ఉన్న వనపర్తి .. ఇప్పుడున్న వనపర్తి వేరు భవిష్యత్ తరాల బాగు కోసమే ఈ అభివృద్ధి, పథకాలు సాగునీరు, తాగునీరు, కరంటు, కొత్త జిల్లాలలో కలెక్టరేట్లు, అన్ని గ్రామాల్లో మౌళిక సదుపాయాలకు పెట్టాల్సిన సింహభాగం ఖర్చు పూర్తయింది భవిష్యత్ లో ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరిస్తాం ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న నేపథ్యంలో ఆర్టీసీని ప్రభుత్వపరం చేశాం. వీఆర్ఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాం.మిగతా రాష్ట్రాలతో పోల్చుతుంటే తెలంగాణలోనే అంగన్ వాడీల జీతాలు ఎక్కువ జెండా, ఎజెండాలు, పార్టీలకు అతీతంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారం ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు పొందిన వారు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ తిరుపతిరావు పాల్గొన్నారు. అనంతరం దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అంగన్ వాడీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

ప్రతి జిల్లాలో 50కి పైగా జిల్లా స్థాయి కార్యాలయాలు..

రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలన దక్షత, ముందు చూపుతో 33 జిల్లాలో ఏర్పడి ప్రతి జిల్లాకు 50 నుంచి 55 జిల్లాస్థాయి కార్యాలయాలు ఏర్పాటు కావడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం వనపర్తి జిల్లాలో రోడ్లు, భవనాల శాఖ పర్యవేక్షక ఇంజినీరు (ఎస్ఈ) నూతన కార్యాలయ భవనానికి రాష్ట్ర మంత్రి, కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 33 కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని జిల్లాల్లో ప్రజల సౌలభ్యం కొరకు జిల్లా స్థాయి కార్యాలయాలు ఏర్పాటు కావడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే వనపర్తి జిల్లాలో సైతం 50 నుంచి 55 వరకు జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు కావడం జరిగిందన్నారు. గురువారం వనపర్తి జిల్లాలో నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలకు సంబంధించిన ఆర్ అండ్ బీ పర్యవేక్షక ఇంజినీర్ నూతన కార్యాలయం వనపర్తి జిల్లాలో ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముందుచూపు, పరిపాలన దక్షతతో నేడు అన్ని జిల్లాలకు జిల్లా స్థాయి కార్యాలయాలు ఏర్పాటు అయ్యాయని, దాని మూలంగా సత్వర పనులు జరగడమే కాకుండా అనేక రకాల ఉపాధి, పర్యవేక్షణ పెరిగి సత్వర పనులు పూర్తి కావడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, ఎస్. ఈ ఆర్ అండ్ బీ ఎం. నర్సింగమ్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కార్య నిర్వాహక ఇంజనీరు దేశ్యా నాయక్, డిప్యూటీ ఈ. ఈ దానయ్య ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలి..

కారుణ్య నియామకం పొందిన ఉద్యోగులు తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి మంచి పేరు తెచ్చుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. సర్వీసులో ఉంటూ మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల కొరకు ఎదురుచూస్తున్న 19 మందికి బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించిన కార్యాలయాల్లో పని చేస్తూ మరణించిన వారికి వారి వారసులకు విద్యార్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగంలో నియామకాలు ఉంటాయని, ఈ రోజు జిల్లాలో మొత్తం 19 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇస్తున్నట్లు తెలిపారు. ఇందులో 11 మందికి రెవెన్యూ శాఖలో, ఎస్సీ కార్పొరేషన్ లో 2, జిల్లా సహకార సంఘం కార్యాలయంలో లో 2, మిగిలినవి ట్రెజరీ, ట్రాన్స్పోర్ట్, వైద్య ఆరోగ్య శాఖ, ఇరిగేషన్ శాఖలకు ఒక్కో పోస్టు చొప్పున కేటాయించారు. కారుణ్య నియామకాలు పొందినవారు నిజాయితీతో పనిచేసి మంచిపేరు తెచ్చుకోవాలని తెలియజేశారు. అనంతరం జిల్లా పంచాయతీరాజ్ శాఖలో 6 మంది జూనియర్ పంచాయతీ సెక్రెటరీలకు రెగ్యులరైజ్ ఉత్తర్వులను మంత్రి చేతులమీదుగా అందజేశారు. జూనియర్ పంచాయతీ సెక్రటరి లు వారి పనితీరు ప్రామాణికంగా రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగిందని, వనపర్తి జిల్లాలో ఇప్పటి



వరకు 32 మంది జూనియర్ పంచాయతీ సెక్రెటరీలకు రెగ్యులరైజ్ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు, డి.పి. ఒ సురేష్ పాల్గన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి..

ఉద్యాన విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి మంత్రి క్యాంపు కార్యాలయంలో పండ్ల తోటల నర్సరీల పెంపకంపై మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న మోజర్ల శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం కళాశాల విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వీసీ నీరజా ప్రభాకర్, డీన్ ఆఫ్ హార్టికల్చర్ డాక్టర్ అడప కిరణ్ కుమార్, అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రైవేటు అన్న ఆలోచన లేకుండా భిన్నరంగాలలో రాణించాలి గ్రూప్స్, సివిల్స్ ఉద్యోగాల మీద దృష్టిసారించాలని, నిరంతరం ఏదో పనిలో నిమగ్నం కావాలి .. జీతం మీద కాకుండా పని మీద దృష్టిపెట్టాలి. వ్యవసాయ విద్యను అభ్యసించిన వారు కలెక్టర్, ఆ పై స్థాయి ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారని, వ్యవసాయ భూములు ఉన్న విద్యార్థులు వ్యవసాయం మీద దృష్టి సారించాలన్నారు. విభిన్న రకాల పంటలు సాగుచేయాలి .. సాగులో అద్భుతాలు సృష్టించాలని పేర్కొన్నారు. ఇతరులకు మార్గదర్శనంగా ఎదగాలి ఎల్ఐసీ ఏజెంట్లను ఆదర్శంగా తీసుకుని రైతుల వద్దకు వెళ్లి వారికి పంటలసాగుపై సలహాలు ఇవ్వాలి సొంతంగా మీరే రైతులతో ఒక నెట్ వర్క్ ను సృష్టించుకోవాలన్నారు.



వేతనం రూ.18 వేలకు పెంచాలని ధర్నా



వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఆర్డీవో ఆఫీస్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి. ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బుచ్చమ్మ అధ్యక్షత వహిస్తూ, ఈ సందర్భంగా, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే సునీత, సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు. మాండ్ల రాజు, పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 32 సంవత్సరాలుగా. మైదాన ప్రాంతంలో గత 18 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారన్నారు. ప్రారంభం నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగులు పొందారు, రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం. ఆన్లైన్ పనిచేయడం. బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు, ఇతర ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. ప్రతిరోజు ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సబ్ సెంటర్స్. బస్తి దావఖానాలో పని చేయాలని ఆశలకు ప్రభుత్వం చెబుతున్నదని, ఇంత పని చేస్తున్న ఆశా కార్యకర్తలకు కేవలం రూ.9750 రూపాయలు పారితోషకాలు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాకార్యకర్తల పారితోషకాలను రూ.18,000 కు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. లెప్రసి సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించాలి. వాలంటరీలను ఏర్పాటు చేయాలి, ఆశలకు పని భారం తగ్గించాలి జాబ్ చార్టును విడుదల చేయాలి, 2021 జులై నుంచి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలి, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలోవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెలల బకాయిలు డబ్బులు వెంటనే చెల్లించాలి, 32 రకాల రిజిస్టర్స్ ను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలని కోరారు. క్వాలిటీతో కూడిన ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫాం వెంటనే ఇవ్వాలి, ఆశలకు ప్రసూతి సెలవుల పైన సర్కులర్ వెంటనే జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రభుత్వం, ఆశల ఆవేశానికి గురికాక తప్పదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి లు గోపాలకృష్ణ, సూర్యవంశం రాము, సీఐటీయూ జిల్లా నాయకులు ఎన్ రాములు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు, ఇంద్ర, శ్యామల, బాలమణి, సుజాత,జై భాగ్య, మంజుల, అనసూయ, నీలా , జిల్లాలోని వివిధ గ్రామాలలోని ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలోనే అభివృద్ధి : సర్పంచ్

మదనాపురం : దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డితోనే అభివృద్ధి జరిగిందని సర్పంచ్ వాకిటి బ్రహ్మమ్మ సత్యం అన్నారు. మదనాపురంమండలములోని అజ్జకొలు గ్రామ నాయకులతో కలిసి ఎంఎల్ఏను కలిశారు. మూడోసారి టికెట్ రావడంపై హర్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వాల పాలకులు అభివృద్ధిని మరచి పాలనను భ్రష్టు పట్టించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దేవరకద్ర నియోజకవర్గాన్ని సస్యశ్యామ లంగా తీర్చిదిద్ది గ్రామాలు, ప్రజల అభివృద్ధికి తోడ్పాటు కల్పించిన గొప్ప నాయకుడు ఆల అని కొనియాడారు. మూడోసారి కూడా సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో రాబోయే ఎన్నికల్లో ఎంఎల్ఏ పోటీకి టికెట్ రావడం జరిగిందని, ప్రజలందరి దీవెనలు ఉండటంతో పాటు భారీ మెజారిటీని పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతు కో ఆర్డినేటర్ రాములు గౌడ్, జయచందర్ పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డీఎంహెచ్ఓ



నవతెలంగాణ - మదనాపురం

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రవిశంకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి గోడ పత్రికను విడుదల చేసి ఆయన మాట్లాడారు. ప్రస్తుత కాల ంలో డెంగీ, మలేరియా ఎక్కువ అవుతాయని వాటిని అరికట్టేందుకు జాగ్రత్తలు పాటించాలన్నారు. నీరు నిల్వ ఉండకుండా జాగ్ర త్తలు పడాలని, డ్రమ్ములు, మట్టి కుండలను వారానికి ఒకసారి ఖాళీ చేసి ఆరబెట్టిన తర్వాత తాజా నీటిని నింపాలన్నారు.

కిటికీలకు,వెంటిలేటర్లకు జాలీలు బిగించాలన్నారు. దోమ కాటు నుంచి రక్షించుకునుటకు మస్కిటో బ్యాట్స్, కాయిల్స్, జెట్ బిల్ల లను వాడాల న్నారు. డెంగీ జ్వరం లక్షణాలు, నిర్ధారణ, చికిత్స వంటి వాటిపై అవగాహన కల్పించారు.అనంతరం రికార్డులని తనిఖీ చేశారు. ఈ కార్యక్ర మంలో వైద్యాధికారిణి డాక్టర్ భవాని రెడ్డి, వాల్త్ సూపర్వైజర్ ప్రమీల, సిబ్బ ంది సురేష్ గౌడ్,డీఈఓ విజయ్, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతం



ఆత్మకూరు :ఆత్మకూరు పట్టణంలో3,4,10, వార్డులలోని అంగన్ వాడీ కేంద్రాలలో గర్భిణులకు బుధవారం సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్, ఆత్మకూరు ప్రాజెక్టు సీడీపీఓ భారతీ రెడ్డి ,సూపర్వైజర్ శ్రీలత, కౌన్సిలర్లు మహేశ్వరి, తబ్సీమ్ మోసీన్, ఆయా కేంద్రాల అంగన్వాడీ టీచర్లు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం ..

పెబ్బేరు: పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి గ్రామానికి చెందిన వడ్డే రాణి అనారోగ్యంతో బాధపడుతూ గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు వనపర్తి నియోజకవర్గ నేత మేఘారెడ్డికి సమాచారం చేరవేయగా, మానవతా దృక్పథంతో స్పందించిన మేఘారెడ్డి రూ.5000/లను దహన సంస్కారాలు నిమిత్తం బాధిత కుటుంబానికి అందచేయలని పార్టీ శ్రేణులను కోరారు. వారు వెళ్లి ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు రాములు, శ్యామ్ సుందర్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు భానుచందర్, జైపాల్ రెడ్డి,,యూత్ నాయకులు రాజేష్,సాయి ప్రసాద్,,మంగలి భాస్కర్, వడ్డే హనుమంతు, వడ్డేకృష్ణయ్య, శేఖం పాల్గొన్నారు.



గుణాత్మకమైన విద్యను అందించాలి : ఎంఈఓ



తాడూరు : గుణాత్మకమైన విద్యను అందించాలని మండల విద్యాశాఖ అధికారి భాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పీఎస్ తాడూరు పాఠశాలను మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా విద్యార్థులకు వర్క్‌బుక్స్ అందుబాటులో ఉంచి సాధన చేయించాలన్నారు. అలాగే ఉపాధ్యాయులు పాఠ్య ప్రణాళిక సిద్ధం చేసుకుని రోజువారి బోధన కొనసాగించాలన్నారు. విద్యార్థులలో రోజురోజుకు గుణాత్మకమైన విద్యా అందించడంలో అభివృద్ధి కనిపించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే రాగిజావా, మధ్యాహ్న భోజనం విషయంలో నాణ్యత లోపించకుండా చూడాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయులపై ఉందని, క్రమం తప్పకుండా ఉపాధ్యాయులు ఎవరో ఒకరు రుచి చూసి విద్యార్థులకు వడ్డించాలన్నారు. అలాగే ప్రతి రికార్డును ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆనంద్, శ్రీనివాసులు, సీఆర్పీ నరేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

నల్లమల్ల నగర బహిరంగ సభ కరపత్రాలు విడుదల



అచ్చంపేట : బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న నిర్వ హిస్తున్న నల్లమల్ల నగర బహిరంగ సభ కరపత్రాలను పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఎస్పీ నాయకు లు విడుదల చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఇంచార్జ్ మొత్కూరి నాగార్జున్ మాట్లాడుతూ నగర సభను విజయ వంతం చేయడానికి ప్రణాళికలు రూపొందించుకుంటున్నామని ప్రతి కార్యకర్త, నాయకులు బాధ్యతగా తరలిరావా లని పిలుపునిచ్చారు. నల్లమల్లలో బహుజన సమాజ్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కమిటీ ఉపాధ్యక్షులు పానుగంటి ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి జాకీర్, కార్యదర్శి రమేష్, వంగూరు మండల అధ్యక్షుడు నారిమల శ్రీకాంత్, ఉప్పునుంతల అధ్యక్షుడు రామ్ పటేల్, పసునూరి శ్రీనివాసులు, చారి, కృపానందం, మీసాల సురేష్, శ్రీశైలం, భీమ్నాకుల జంగయ్య, బాలయ్య, సందీప్, బాలరాజు, కాశీం, అంజి, హిమామ్, శంకర్, జంగయ్య, శేఖర్, సురేష్, బాలకృష్ణ, నిరంజన్, మల్లేష్ ఉదయ్ ఉన్నారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన గిరిజన యువకుడు

నవతెలంగాణ-అచ్చంపేట



ఏజెన్సీ మారుమూల గిరిజన తండాకు చెందిన యువకుడు ఎంబీబీఎస్ సీటు సాధించాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మారుమూల గిరిజన ప్రాంతం మండల పరిధిలోని దేవులతాండకు చెందిన సబావట్ కిషన్, దేవిల రెండవ కుమారుడు సత్యనారాయణ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్‌లో సీటు సాధించాడు. సత్యనారాయణ పాఠశాల విద్య గిరిజన గురుకుల పాఠశాల కొండాపూర్‌లో పూర్తి చేసాడు. ఇంటర్మీడియట్ విద్య కూడా గిరిజన ప్రతిభ కళాశాల ఖమ్మంలో పూర్తి చేశాడు. ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల తండాలోని స్నేహితులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మిగిలిన సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని తెలంగాణ సాంఘిక గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ మిగిలిన సీట్లకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆ కళాశాల ప్రధానాచార్యురాలు ఏ.సుమతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సీట్లకు ఎస్సీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులు ధృవపత్రాలు రెండు జతల నకలు, నాలుగు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని కళాశాలలో అందజేయాలని తెలిపారు.

మూగి లక్ష్మీకి జూపల్లి నివాళి

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



మండల పరిధిలోని కుడికిల్ల గ్రామానికి చెందిన మూగి కాశన్న సతీమణి మూగి లక్ష్మీ క్యాన్సర్‌తో మరణించింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కుడికిల్ల గ్రామానికి చేరుకుని మూగి లక్ష్మీ భౌతికకాయానికి పూలమాలతో నివాళులు అర్పించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఆయనతో పాటుగా కొల్లాపూర్ మండల, కుడికిల్ల గ్రామ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్ మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య, కార్యాలయప సిబ్బందిని రెగ్యులర్ చేయాలని బుధవారం మున్సిపల్ చైర్మన్ రఘుప్రోలు విజయలక్ష్మి చంద్రశేఖర చారికి, కమిషనర్ సొంటే రాజయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్తామని, న్యాయం చేస్తామని మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ సిబ్బందికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ అన్ని విభాగాల ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన పీఆర్సీ ప్రకటిస్తూ ఐఆర్ వెంటనే ఇవ్వాలి



ఉప్పునుంతల : నూతన పీఆర్సీ ప్రకటిస్తూ ఐఆర్ వెంటనే ఇవ్వాలని జిల్లా అధ్యక్షులు మామిళ్ళ సుదర్శన్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో రాష్ట్రోపాధ్యాయ సంఘం బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్సీ కమీటీని ప్రకటిస్తూ తక్షణమే ఐఆర్‌ను ప్రకటించాలని కోరారు. టీచర్ల బదిలీల నోటిఫికేషన్ గత విద్యా సంవత్సరంలో వెలువడిన నేటికీ కోర్టులో ప్రభుత్వం నాన్చుడు ధోరణిని అవలంబిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే చిత్తశుద్ధితో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను చేపట్టుటకు చొరవ చూపాలన్నా రు. సీపీఎస్‌ను వెంటనే రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. పండితులను, పీఈటీలకు పదోన్నతులను వెంటనే చేపట్టాలన్నా రు. పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ ఏరియర్స్, మెడికల్ బిల్లులు, సరెండర్ బిల్లులు, జీపీఎఫ్ పార్ట్ ఫైనల్ బిల్లులు, టీఎస్‌జీఎల్‌ఐ తదితర అన్ని రకాల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ-2003 వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, అదేవిధంగా 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు తిరిగి సొంత జిల్లాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోకల సతీష్, మండల అధ్యక్షులు విక్రమ్, ప్రధాన కార్యదర్శి వెంకట్రావు, జిల్లా బాధ్యులు లక్ష్మారావు, సత్యనారాయణ, గోవు సింగోటం, డాక్టర్ శ్రీనివాస్, వెంకటయ్య, వీరోజి పాల్గొన్నారు.

ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-కొల్లాపూర్

మండల పరిధిలో గల నార్లాపూర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణంకై గ్రామ సర్పంచ్ మనెమోని చిట్టెమ్మ వెంకటయ్య బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ (ఎస్‌డి ఎఫ్) ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి నిధుల ఐదు లక్షలు మంజూరైనట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా ప్రహరీ గోడ నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



అచ్చంపేట రూరల్ : పట్టణంలోని దర్శన్ గడ్డ (3వ వార్డు)కి చెందిన రోజా మృతి చెంద డంతో బుధవారం అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేస్తున్న విషయం తెలుసుకొని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అక్కడికి చేరుకుని మృతురాలి కుటుంబా న్ని పరామర్శించి, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

దివ్యాంగుల సంక్షేమంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి

- ప్రతి మండల కేంద్రంలో దివ్యాంగులకు కమ్యూనిటీ భవనాలు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు



అచ్చంపేట రూరల్ : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగులకు ప్రతి నెలా ఇచ్చే ఫించన్లను 3,016 నుండి 4,016 రూపాయలు పెంచి దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆసరా దివ్యాంగుల పెన్షన్ పెంపుదల పంపిణీ కార్యక్రమంలో 4వేల మంది దివ్యాంగులకు ఒక కోటి అరవై లక్షల ఏడు వేల ఏడు వందల డెబ్బది ఆరు వేల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగుల సంక్షేమానికి పెద్ద పీట వేసారాని, గత కాంగ్రెస్ పాలకులు ఇచ్చే 200 రూపాయల నెలసరి ఫించన్లను దశల వారీగా 500 రూపాయల నుండి 4 వేల 16 రూపాయల వరకు పెంచి వారి సంక్షేమానికి పెద్ద పీట వేసారన్నారు. దివ్యాంగులకు బ్యాటరీలతో నడిచే ట్రై సైకిళ్లతో పాటు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న వారికి మూడు చక్రాల స్కూటర్లను కూడా ఇచ్చి వారు స్వసక్తితో బ్రతికేలా చేయూతనిచ్చారన్నారు. ప్రతి పథకాలలో, నియామకాలలో దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్ ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించారన్నారు. అచ్చంపేట పట్టణంలో పాత ఆర్డీఓ కార్యాలయం సమీపంలో దాదాపు కోటి రూపాయల విలువ చేసే 450 గజాల స్థలంలో రూ.25లక్షలతో దివ్యాంగుల కమ్యూనిటీ భవనాన్ని మంజూరు చేశామన్నారు. ఇంకా రూ.30లక్షల వరకు అదనంగా నిధులు కేటాయిస్తానని మాటిచ్చారు. దివ్యాంగుల పెన్షన్ పెంచిన ఈ రోజును దివ్యాంగుల ఆత్మ గౌరవ దినంగా ప్రకటించాలన్న మీ కోరికను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నియోజకవరంగలోని ప్రతి మండల కేంద్రంలో దివ్యాంగుల కమ్యూనిటీ భవనాలను ఏర్పాటు చేస్తామని, మీమీ మండల కేంద్రాలలో స్థలాలను ఎంచుకోవాలని నెల రోజులలో నిర్మాణ పనులు ప్రారంభమవ్వాలన్నారు. ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీటవేస్తు నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రిని మంజూరు చేయిస్తే, వసతులు, డాక్టర్లు లేరంటూ బూటకపు ప్రజారాలు చేస్తూ కోర్టుపోయిన ఇక్కడి ప్రయివేట్ క్లీనిక్‌లు నడుపుకుంటున్న డాక్టర్లను మరల ఇక్కడికే రప్పించడమే కాకుండా ఇరుకైన క్లీనిక్‌లలో వైద్యం, ప్రసావాలు చేస్తూ ప్రజల ప్రాణాలను హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగునిపై చేయి చేసుకున్నాని నాపై దుష్ప్రచారం చేసినా మీరంతా నా వెనకేవుండి వారి ఆరోపణలను తిప్పికొట్టారని మీకు ఎప్పటికి రుణపడి వుంటానని అన్నారు. 100 కోట్లకు అమ్ముడు పోయానని ప్రచారం చేస్తూ, నాపై పోస్టర్లు వేసి అభాండాలు వేస్తున్నారని వేల కోట్ల నిధులతో అచ్చంపేటను అభివృద్ధి చేస్తున్న వాటిపై ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ్మా గౌడ్, డీఆర్‌డీఏ పీడీ నర్సింగరావు, ఆర్డీఓ గోపిరాం నాయక్, ఎంపీపీ ఆర్.శాంతాబాయి, లోక్యానాయక్, జడ్పీటీసీ సభ్యులు రాంబాబు, ఎంపీడీఓ మధుసూదన్ గౌడ్, మున్సిపల్ కమీషనర్ బి.శ్రీహరి రాజు, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి : సీఐటీయూ



మహబూబ్‌నగర్ డెస్క్ : ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లను ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుందని శ్రమకు తగ్గ వేతనం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లెప్రసీ సర్వే, కంటి వెలుగు లాంటి సర్వేలు చేయించుకుని కనీసం డబ్బులు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో కరోనాకాలంలో కష్టపడి




పని చేశారని గ్రామాలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో ఆశ వర్కర్ల పాత్ర గణనీయమైనదని అన్నారు. ఇంత శ్రమ చేస్తున్న ప్రభుత్వం ఎందుకు వేతనాలు పెంచడం లేదని ప్రశ్నించారు. సమస్యలు అనేకంగా ఉన్నాయని, వారికి కనీసం సేఫ్టీ పరికరాలు కూడా అందించడం లేదని, టీబి ఇతర అనేక రోగాలు ఉన్న వ్యక్తుల దగ్గరికి అవసరమైన మందులు ఇస్తున్న వారిని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే రూ.18వేల వేతనం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు పర్వతాలు, ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రామయ్య, మల్లేష్, బాలస్వామి, కోశాధికారి అశోక్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి, వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత, శ్రీదేవి, భాగ్యమ్మ పాల్గొన్నారు.

వంగూరు : ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని బుధవారం కలెక్టరేట్ ముట్టడించడానికి వంగూరు మండల ఆశ వర్కర్లు వెళ్లారని సీఐటీయూ నాయకులు బండపల్లి బాలస్వామి తెలిపారు. కార్యక్రమంలో వెంకటమ్మ, నిర్మల, చంద్రకళ, సూర్య కళ, సైదమ్మ, సుమతి, తిరుపతమ్మ, సైదమ్మ వసంత, హైమావతి, ఉమాదేవి ఉన్నారు.



జాతీయ ఉపాధి హామీలో అవకతవకలు, ఆరోపణలు : అడిషనల్ డైరెక్టర్ డీఆర్‌డీఓ




అచ్చంపేట రూరల్ : అచ్చంపేట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో అడిషనల్ డైరెక్టర్ డీఆర్‌డీఓ డి.రాజేశ్వరి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 13వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో 38గ్రామ పంచాయతీలలో చేపట్టిన వివిధ పనులలో పలు కీలక అంశాలు, ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఏపీఓ, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్ల విధి నిర్వహణలో నిర్లక్ష్యం వల్ల చేపట్టిన పనులలో అధిక శాతం పట్టాదారు పాసుపుస్త కాలు, పీఆర్ రికార్డులు, కూలీలు నష్టపోయిన డబ్బులు, సంతకాలు లేకుండానే చెల్లించిన కూలీల వేతనం, మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వల్ల పడిపోయిన సర్వైవల్ పర్సంటేజ్, టేకు చెట్ల పెంపకంలో కనరాని చెట్లపై రికవరీకి ఆదేశాలు, ఎంబీల నిర్వహణలో అలసత్వం, రోజుగా దివాస్ నిర్వహణ లోపం, చేపట్టిన పనులకు కనరాని సూచిక బోర్డులు లాంటి వివిధ అంశాలలో పలు లోపాలు అవకతవకలు ఆరోపణలుపై అడిషనల్ డైరెక్టర్ డీఆర్‌డీఓ సంబంధిత ఉద్యోగులను నిలదీశారు. విచారణ కొనసాగుతుంది. కార్యక్రమంలో ఎంపీపీ ఆర్.శాంతాబాయి, లోక్తానాయక్, ఎంపీడీవో మధుసూదన్ గౌడ్, ఏపీవో వెంకటేశ్వర్లు, ఏపీడి శ్రీనివాసులు, డీవీఓ నసీరుద్దీన్, అంబుడ్స్ మెన్ జంగయ్య, ఎస్‌ఆర్‌పీ కొండలు, ఎస్‌టి ఎం.సాయి గణేష్, ఏపీవో పర్వతాలు, ఈసీ భాస్కర్, టీఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నిరంకుశ పాలనను అంతమొందించడమే కాంగ్రెస్ లక్ష్యం



బిజినేపల్లి : మండల కేంద్రంలోని గిరిజన మహిళపై జరిగిన దాడిని ఖండిస్తూ మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర గిరిజనుల కార్యవర్గ సభ్యులు ప్రేమ్‌నాయక్, రాష్ట్ర మాజీ ప్రజా ప్రతినిధుల సంఘం కార్యదర్శి దేవరకొండ రామచందర్ మాట్లాడుతూ ఎల్బీనగర్ చౌరస్తాలో గిరిజన మహిళ లక్ష్మీబాయినీ అక్రమంగా అరెస్టు చేసి విచక్షణ రహితం గా కొట్టారన్నారు. ఆమె తన కూతురు పెళ్లి కోసం హైదరాబాదులో ఉన్న తన ఇంటిని కుదబట్టి రూ.3లక్షలు తన కూతురి పెళ్లి కోసం తీసుకొని రాగా ఈ డబ్బులు ఎక్కడివని ఆమెను అక్రమంగా అరెస్టు చేసి 3గంటల పాటు అటూ ఇటూ తిప్పుతూ ఆమెపై థర్డ్ డిగ్రీ ఉపయోగించి చెప్పుకోరాని చోట కొట్టారన్నారు. ఈ రాష్ట్రంలో గిరిజన మహిళపై ఇంత ఘోరంగా కొట్టడం ఎందుకని ఆయన ప్రశ్నించాడు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి తొలి అమరుడు బొజ్జ నాయక్ త్యాగం దీని కోసమేనా మా రాష్ట్రం మాకు వస్తే మా ఉద్యోగాలు, మా నీళ్లు, మా ఆత్మగౌరవం ఉంటుందని ఆయన ప్రాణ త్యాగం చేస్తే నేడు గిరిజనులను అక్రమ కేసులు పెట్టి కొట్టడం దీని కోసమేనా మా విద్యార్థుల త్యాగం అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ లేకపోతే మాకు ఈ స్వేచ్ఛ ఉండేది కాదని ఆయన ఇచ్చిన ఓటు హక్కు ద్వారా ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ మేధావులు అందరూ ఖండించాలన్నారు. ఈ కేసును తప్పుదోవ పట్టిస్తే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఇచ్చినటువంటి హక్కుల ద్వారా న్యాయస్థానాలను సంప్రదించి ఆందోళన చేస్తామని ఈ మదమెక్కిన రాజ్యాన్ని మెడలు వంచక తప్పదన్నారు. గతంలో కూడా ఈ నియోజక వర్గంలో బాల్య నాయక్‌పై దాడి చేసిన ఈ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇది మరొక ఉంటే గత 3రోజుల క్రితం నాగర్‌కర్నూల్ మండలంలో పెద్ద ముద్దునూరు గ్రామానికి చెందిన బుడగ జంగాల తిరుపతయ్యను నరాలు చిట్లే విధంగా కొట్టారన్నారు. ఈ విషయంపై జడ్పీటీసీ శ్రీశైలంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన నేటికీ కేసు నమోదు చేయడం లేదన్నారు. దీనిబట్టి పోలీసు వ్యవస్థ ఎటువైపు ఉందని మనము అర్థం చేసుకోవచ్చాన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు వెంకటస్వామి, మధు సూదన్ రెడ్డి, నజీర్, మాజీ సర్పంచ్ తిరుపతయ్య, వట్టెం సర్పంచ్ అమృత రెడ్డి, ఆదివాసి గిరిజన రాష్ట్ర నాయకులు వాళ్లే నాయక్, రామచంద్రనాయక్, రాజు నాయక్ పాల్గొన్నారు


నియోజకవర్గ అభివృద్ధికి అహోర్నిశలు కృషి చేస్తా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-వెల్దండ

కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. బుధవారం వెల్దండ మండల పరిధిలోని రాఘయి పల్లి, పెద్దాపూర్, కంటోని పల్లి గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా రాఘయిపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం పెద్దాపూర్ గ్రామంలో నూతంగా నిర్మించిన రైతు వేదిక కార్యాలయాన్ని, సీసీ రోడ్లు, పల్లె ప్రకృతి వన్నాన్ని ప్రారంభించారు. అలాగే వెల్దండ నుండి కంటోని పల్లి గ్రామంలో జీపీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీశైలం జాతీయ రహదారి నుండి కంటోని పల్లి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2.56 కోట్లు మంజూరు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందిందన్నారు. ప్రతి గడపగడపకు కేసీఆర్ ప్రవేశపెట్టిన ఏదో ఒక పథకం ఇప్పటికే చేరిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల అవసరాలను గుర్తించి వారికి ఆమోదయోగ్యమైన సంక్షేమ పథకాలను తీసుకొస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు అచ్చాలు, గోరటి శ్రీనివాస్, పెద్ది రామకృష్ణ, వైస్ ఎంపీపీ శాంతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, వెల్దండ సర్పంచ్ భూపతి రెడ్డి, ఎంపీటీసీ మోతిలాల్ నాయక్, చక్రవర్తి, ఉప సర్పంచ్‌లు సురేందర్, నరసింహ, జాంకి, అలివేలు , రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బాస్కర్ రావ్ , మాజీ ఎంపీపీ జయప్రకాష్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, ఎంపీటీసీలు గుత్తి వెంకటయ్య, నాయకులు రాములు యాదవ్, వెంకటయ్య, నాగులు నాయక్, జైపాల్ నాయక్, గోపాల్ నాయక్, కొండల్, రాజు యాదవ్ పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇచ్చేవరకు పోరాటం ఆగదు : సీఐటీయూ



జోగులాంబ గద్వాల : రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేల ఇవ్వాలని, పని భారం తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలని బుధవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాలో భాగంగా తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఏవో భద్రప వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ.నరసింహ మాట్లాడుతూ జిల్లాలో ఆశ వర్కర్లపైన పనిభారం రోజురోజుకు పెరిగిపోతుందన్నారు. పారితోషకాలు లేని పనులు విపరీతంగా చేస్తున్నారని దీనివల్ల మానసికంగా శారీరకంగా అనారోగ్యాల పాలవడంతో పాటు మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని వేతనాలు కూడా చాలీచాలని ఇస్తూ వెట్టిచాకిరి గురి చేస్తున్నారన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో వేతనాలు పెంచకుండా కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. పక్కలో ఉన్న ఆంధ్రాలో ఫిక్స్ వేతనం రూ.10వేలు ఇస్తున్నారన్నారు. కేంద్ర కనీస వేతనాల సలహా బోర్డు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కనీసం ఫిక్స్ వేతనం అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. ఆశా వర్కర్ల సేవలను ప్రపంచ ఆరోగ్య సంస్థ కరోనా విపత్తు సందర్భంగా దేశంలో ఆశ వర్కర్లు తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలు అందించారన్నారు. అర్హులైన ఆశలు అందరికీ వికలాంగుల, వితంతుల పింఛన్ అమలు చేయాలని ఇప్పుడు ఉన్నటువంటి పింఛన్లు తొలగించరాదన్నారు. అలాగే అర్హులైన వారందరికీ గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. లేకుంటే రాబోయే భవిష్యత్తులో ఆశ వర్కర్ల ఉద్యమము ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పద్మ, కార్యదర్శి సునీత, జిల్లా నాయకులు సరస్వతి, మాధవి, కాంతమ్మ, చెన్నమ్మ, సుజాత, అనసూయ, నాగ ప్రమీల, పద్మ, నాగేశ్వరమ్మ, రాధమ్మ, మల్లేశ్వరి, జయమ్మ, సుజాత, చిట్టెమ్మ పాల్గొన్నారు

గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్ ధ్యేయం



నవతెలంగాణ-పదర

మండల కేంద్రంలోని ఉడిమిళ్ల గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నిధులతో గతంలో రూ.90లక్షలతో బుధవారం రూ.15లక్షలతో సీసీ రోడ్డు పనులకు స్థానిక జడ్పీటీసీ రాంబాబు నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ మాదిగ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కృషితో గ్రామంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోలి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు ఎల్లయ్య, మహిళా మండలి అధ్యక్షురాలు లక్ష్మమ్మ, గ్రామ సర్పంచ్ శారద భాస్కర్, డిప్యూటీ సర్పంచ్ శివయ్య, పదర మండల కో-ఆప్షన్ రఫీ, రైతుసమయ సమితి గ్రామ అధ్యక్షుడు దూద్య, యూత్ అధ్యక్షుడు వీరఅంజి, రవి, బాలయ్య, పరమేష్, ఉప్పుతొల అంజి, దేరంగుల మల్లేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వైద్యవిద్యలో ప్రతిభ చెదురుపల్లి విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-వెల్దండ



నాగర్‌కర్నూలు జిల్లా వెల్దండ మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన కొమ్ము ప్రభాస్ ఇటీవల వైద్యవిద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సీట్ సాధించాడు. చెదురుపల్లి గ్రామంలో బాల్య విద్యాభ్యాసం చేసిన ప్రభాస్ గౌళిదొడ్డిలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి నీట్ పరీక్షకు హాజరయ్యాడు. ఇటీవల వెలువడిన నీట్ పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సంపాదించాడు. నీట్‌లో సీటు సాధించిన ప్రభాస్‌ను అతని తల్లదండ్రులను చెదురుపల్లి గ్రామ ప్రజలు అభినందించారు.

తహసిల్దార్‌కు ఘనంగా వీడ్కోలు



నవతెలంగాణ-వంగూరు

మండల కేంద్రంలో తహసిల్దారుగా రాజు నాయక్ 3 సంవత్సరాల 8 నెలలు సేవలందించి ఈ మధ్యకాలంలో మిడ్జిల్ మండలానికి బదిలీ అయ్యారు. తహసీల్దార్‌కు ఎంపీపీ బీమమ్మ అధ్యక్షతన బుధవారం వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి ఆర్డీవో శ్రీను పాల్గొని మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాలు రైతులు, ప్రజాప్రతినిధులు, పాలకుల సమన్వయంతో ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించి రైతులకు చేదోడు వాదోడుగా ఉన్నందుకే చాలా సంవత్సరాలు నిధులు నిర్వహించారన్నారు. నిజాయితీగా నిబద్ధతతో విధి నిర్వహణ సక్రమంగా ఉన్నట్లయితే మంచి పేరు వస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు, రైతు సమన్వయ అధ్యక్షులు నారాయణరావు, కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంద రాజేందర్ రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు గణేష్ రావు, లాలు యాదవ్, ఎల్లాగౌడ్, వెంకటేశ్వరరావు, పుల్లయ్య, రవి యాదవ్, అంతారం రమేష్, ముఖేష్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

'ఆరెకటికలు ఏకం కావాలి'

నవతెలంగాణ-తిమ్మాజిపేట



తమ హక్కుల సాధన కోసం ఆరెకటికలు ఏకం కావాలని ఆరెకటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపల్లి అశోక్ పిలుపునిచ్చారు. తిమ్మాజీపేట మండల కేంద్రంలో బుధవారం ఆరెకటికల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 500 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మటన్ షాపులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని బీసీడీ నుండి తమను బీసీఏ గ్రూపులోకి మారుస్తూ జీవో తేవాలన్నారు. 90శాతం సబ్సిడీతో 3లక్షల రుణాలు బ్యాంకుల ద్వారా మహిళలకు ఇప్పించాలన్నారు. వైన్స్ టెండర్లలో 30శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఆరెకటికలకు అవకాశం కల్పించాలన్నారు. సమస్యలు సాధించేందుకు చేపట్టే ఆందోళన కార్యక్రమాలలో ఆరెకటికలు అందరూ కలిసి రావాలన్నారు. సమావేశంలో రాష్ట్ర ఆరెకటిక సంఘం నాయకులు నందీశ్వర్ జి, నాగేష్, శ్రీనివాస్, ఆరెకటిక సంఘం నాయకులు ఉన్నారు.

'బదిలీలు, పదోన్నతులకు చొరవ తీసుకోవాలి'



అచ్చంపేట : ఉపాధ్యాయుల బదిలీలపై ఉన్నత న్యాయస్థానంలో ఉన్న కేసు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, సాధ్యం కాని యెడల పదోన్నతులు, నియామకాల ప్రక్రియ చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కొర్ర శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం టీఎస్ యూటీఎఫ్ అమ్రాబాద్ మండలం సభ్యత్వంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల మన్ననూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, మన్ననూర్ జడ్పీహెచ్ఎస్ బాయ్స్ అమ్రాబాద్, గర్ల్స్ అమ్రాబాద్, సీపీయస్ అమ్రాబాద్, కేజీబీవీ, ఉర్దూ మీడియం, ఏహెచ్ఎస్ జంగం రెడ్డిపల్లి పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉండటం వలన పిల్లలకు నాణ్యమైన విద్య అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పర్యవేక్షణ అధికారుల లేకపోవడం, ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్ట్ టీచర్ల కొరత వల్ల ప్రభుత్వ విద్యావ్యవస్థ తీవ్ర సంక్షోభానికి దారితీసిందన్నారు. పదోన్నతులు, నియామకాల ద్వారానే ఖాళీలు భర్తీ అవుతాయన్నారు. నూతనంగా ఏర్పడిన జిల్లాల్లో 21 జిల్లాలకు డీఈఓ పోస్టులు, నియోజకవర్గానికి ఒక డిప్యూటీ ఈఓ పోస్టు, ప్రతి నూతన మండలానికి ఒక ఎంఈఓ పోస్ట్ మంజూరు చేయాలని కోరారు. పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం సర్వీసు పర్సన్స్‌ను, ఉపాధ్యాయ ఖాళీల్లో విద్యావాలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి దశలవారీ ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సమస్యలపై సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.రామచంద్రు, మండల ప్రధాన కార్యదర్శి పి.బాలరాజు, అధ్యక్షులు డి.రవి, ఉపాధ్యక్షులు వి.మోహన్ లాల్, మోతిరం, శంకర్, సేవ్య, వెంకటయ్య, శ్రీరామ్, శివలింగం పాల్గొన్నారు.



దీనస్థితి నుంచి.. ఉన్నతస్థాయికి..

- రెక్కాడితేగాని.. డొక్కాడని కుటుంబం
- బడి లేనప్పుడల్లా..కూలీ పనుల్లో కృష్ణ





ఉండవల్లి : కూడు.. గూడు .. గుడ్డ కరువైె దుస్థితిలో ఉన్న కుటుం బంలో జన్మించిన కృష్ణ. నేడు అంతరిక్షయానం చంద్రయాన్-3లో చంద్రుడుపై వచ్చే కంపనాలు గుర్తించి రికార్డు చేసే పనిలో కృష్ణ ఉంటారని తల్లిదం డ్రులు తెలిపారు. చంద్రయాన్-3లో తన కుమారుడు కృష్ణ పాల్పంచు కోవడం హర్షణీయం. వివరాల్లోకి వెళ్తే.. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండల కేంద్రంలోని కుమ్మరి మద్దిలేటి, లక్ష్మీదేవి దంప తులకు ముగ్గురు సంతానం. ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు కృష్ణ. చిన్న ప్పటి నుంచి కుటుంబ కష్టాలు తెలుసుకొని తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా నిలిచేవారు. బడికి సెలవుల సమయంలో కూలీ పనులు చేసి తల్లిదండ్రులకు సహకించేవాడని తెలిపారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలోనే పదో తరగతి వరకు విద్యాభ్యాసం చేసి అక్కడి నుంచి పీఈటీ సహాయంతో పాలిటెక్నిక్ కళాశాల చేరి వాసవీ తిరుపతి యూనివర్సిటీలో బీటెక్ పూర్తి చేశారు. 2018 సంవత్సరంలో బెంగళూరులోని ఇస్రోలో ఉద్యోగం సంపాధించాడు. చిన్నప్పుడు పోలియో వచ్చి కాలు పడిపోవడంతో అంగవైకల్యం పరిస్థితులు ఇబ్బందులు కలిగించినప్పటికీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి వైద్య సహాయంతో మెరుగుపడింది. తాత సాంబశివుడు, తల్లిదండ్రుల సహకారంతో పట్టుదల భవిష్యత్ స్ఫూర్తిని బట్టి ఈ స్థాయికి తీసుకొచ్చినట్లు కృష్ణ పేర్కొన్నారు. పట్టుదలతో ఆర్థిక ఇబ్బందులు పరిస్థితులు కృష్ణని అంతరిక్ష స్థాయికి తీసుకొచ్చాయి. చేస్తున్నట్లు కృష్ణ తల్లిదండ్రులు తెలిపారు.

హర్షణీయం..

ఓ పల్లెటూరు నుంచి చంద్రయాన్ -3 ప్రయోగంలో పేరు పొందడం హర్షించదగ్గ విషయమని తల్లిదండ్రులు మద్దిలేటి కుమ్మరి లక్ష్మీదేవి పేర్కొన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ. దేశానికి, ప్రత్యేక రాష్ట్రానికి పేరు తీసుకువచ్చే విధంగా తన కుమారుడు ఎదగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో మరెన్నో పథకాలు, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



గట్టు : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు .. మంగళవారం రాత్రి గట్టు ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి బల్గెర యేసన్న మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీకి ముఖ్య అతిథులుగా జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు మిట్టదొడ్డి ఇమ్మానేయులు మాదిగ, బల్గెర ముక్కెరన్న మాదిగ, చాగదోనె తిమ్మన్న లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఇమ్మానేయులు మాట్లాడుతూ 29 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగంగా ఆయా ప్రధాన జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల సమయంలో ఎస్సీ వర్గీరణ పట్ల హామీ ఇచ్చి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించేందుకు కృషి చేయాలని అన్నారు. లేదంటే ఆయా ప్రధాన జాతీయ పార్టీలకు గ్రామాల్లో చావుడప్పు మోగిస్తామని హెచ్చరించారు. అనంతరం చాగదోనె గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యాకోబు, ఉపాధ్యక్షుడిగా ఈదన్న, అధికార ప్రతినిధిగా దానియేలు, ప్రధాన కార్యదర్శిగా గుర్రం నాగరాజు, కార్యదర్శిగా దవ్వన్న,కార్యవర్గ సభ్యులుగా జయపుత్ర, విజయ్ మ్మన్న, దేవన్న, ఈదన్న, సురేష్, దవ్వన్న, సులేమాన్, పిల్లి సామేలు, దానియేలు, యాకోబు, పని భీమన్న, తొర్రి రాజు, ఎస్.తిమ్మయ్య, ఈరన్న, గుర్రం నాగరాజు, గుర్రం రాజు, మత్తన్న, కొమ్ము సామేలు, కొమ్ము దావీదులు ఎన్నికయ్యారు.

జయహో భారత్ .. సాహో ఇస్రో

- అంతరిక్షంలో భారత్ ఘన విజయం
- ఇస్రో శ్యాస్రవేత్తలకు శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత



ధరూర్ : చంద్రయాన్-3 చరిత్ర సృష్టించిందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత అన్నారు. జాబిల్లిపై ఇప్పటి వరకు ఏ దేశం దిగని దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్ కాలు మోపిదన్నారు. సాయంత్రం 5.44 గంటలకు ల్యాండింగ్ ప్రక్రియ మొదలవ్వగా 6.04 గంటలకు చందమామను చంద్రయాన్-3 ముద్దాడి.. అంతరిక్షంలో భారత ప్రతిష్టను చాటి చెప్పింది. ఇక నేటి నుంచి 14 రోజుల పాట జాబిల్లిపై రోవర్ పరిశోధనలు జరపనుంది. టీమ్ ఇండియాకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి : గిరిజన సంక్షేమ గురుకుల అప్ గ్రేడ్ జూనియర్ కళాశాలలో తాత్కాలిక (పార్ట్ టైం)జూనియర్ అధ్యాపకులు , ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వనపర్తి గిరిజన సంక్షేమ గురుకుల అప్ గ్రేడ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఐ.గోవర్ధన్ తెలిపారు. మహబూబ్‌నగర్ జడ్చర్ల, అచ్చంపేట వనపర్తి ,పెద్దమందడి , కేటి దొడ్డి ,కొండాపూర్ జూనియర్ కళాశాలలో జూనియర్ అధ్యాపకుల పోస్టులు తెలుగు ,కామర్స్ ,జువాలజీ పీజీటీ పోస్టులు, ఇంగ్లీష్ ,ఫిజికల్ సైన్స్ ,సోషల్ స్టడీస్ బోధకులు పీడీ ,పీఈటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందిన అభ్యర్థులు ఇందుకు అర్హులన్నారు. ఆసక్తి అర్హత ఉన్నవారు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు, ఒక సెట్ జిరాక్స్ ప్రతులతో ఈ నెల 25న ఉదయం 10 గంటలకు మహబూబ్‌నగర్ శివారులోని అప్పన్న పల్లి తిరుమల హిల్స్ లోని టీటీ డబ్ల్యూ ఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించే డెమోకు హాజరుకావాలని కోరారు.

ఉత్సవాలను విజయవంతం చేయాలి

- సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలో నేటినుంచి అనగా 24వ తేదీ గురువారం ఉరుస పండుగ, 27వ తేదీ ఆదివారం ఊరు ముందలమ్మ గంప జాతర, 29వ తేదీ మంగళవారం బోనాల పండుగలను జరుపుకొనుటకు గ్రామ పెద్దలు, కుల సంఘాల పెద్దలు, రైతులు, యువకులు, వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ కార్యాలయం ముందు జరిగిన సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పండుగ సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు శాంతియుతంగా జరుపుకోని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పెద్దకొత్తపల్లి తహసీల్దార్‌గా ఎండీ యూసుఫ్ అలీ



పెద్దకొత్తపల్లి : మండల నూతన తహసీల్దారుగా యూసుఫ్ అలీ పదవీ బాధ్యతలను చేపట్టారు. ఆయన జడ్చర్ల సివిల్ సప్లై గోదాంలో పనిచేశారు. ప్రమోషన్‌పై పెద్దకొత్తపల్లి తహసీల్దారుగా వచ్చి పదవీ బాధ్యతలను తీసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పనిచేసిన తహసీల్దార్ల మాదిరిగానే తనకు కూడా రాజకీయ నాయకులు, మండల ప్రజలు, సిబ్బంది సహకరించాలని కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే వాటిని తప్పనిసరిగా న్యాయపరంగా పరిష్కారం చేస్తానని అన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతి



నారాయణపేట టౌన్ : ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో ముదిరాజులు మెజార్టీగా ఉన్నా వారికి న్యాయం చేకూర్చలేదని అన్నారు. కేసీఆర్ ముదిరాజులను చిన్నచూపు చూస్తున్నారని ఏదో మొక్కుబడిగా చేపలు ఇస్తున్నాం.. చేపలు పట్టుకొని బతకండి అని మీకు అసెంబ్లీలో స్థానాలు ఎందుకనే విధంగా ప్రవర్తిస్తున్నారని ఎద్దేవాచేశారు. ఇక నుండి ముదిరాజుతంతంతంతంతంతంతలు ఏకమై రాబోవు ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. జనాభాలో అత్యధిక శాతం కలిగిన ముదిరాజు లను బీసీబంధులో ఎలాంటి అవకాశం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ముదిరాజులకు మొండి చేయి చూపించారని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ పట్టణ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య పట్టణ యూత్ అధ్యక్షులు ఏ.రాము సంతోష్ కుమార్ వామన్ గేరి గోవింద్ గెరి లక్ష్మీకాంత్ వెంకట్ రాములు ఓం ప్రకాష్ కొనంగి హన్మంతు పట్టణ వార్డు కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఓటు హక్కు కల్పించాలి : కలెక్టర్

- డబుల్ ఓట్లు లేకుండా చూడాలి
- పొరపాట్లు జరిగితే అధికారులదే బాధ్యత

ఉండవల్లి : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం అల్లంపూర్ చౌరస్తా లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో. అధికారులకు ఓటు నమోదు పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఓటర్ నమోదులో డబుల్ పేర్లు లేకుండా, పొరపాట్లు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏ చిన్న తప్పు జరిగినా అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ తిరిగి ఓటర్ల నమోదు చేయాలని అన్నారు. నమోదులో యువకుల శాతం తక్కువ ఉన్నదని ముఖ్యంగా అమ్మాయిల ఓటు నమోదు పైన దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ చేస్తూ ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో ఓటర్ల నమోదు జాబితా సిద్ధంగా ఉండేటట్లు చూడాలని పేర్కొన్నారు. 26 27న స్పెషల్ క్యాంపు నిర్వహించాలన్నారు. రాష్ట్ర ఎన్నికల ఆదేశాల మేరకు.. ఈ నెల 26,27, 30 ,31 క్యాంపుల ద్వారా పర్యవేక్షించాలని సూచించారు అక్టోబర్ 10, 2023 నాటికి ఓటర్ల జాబితా సిద్ధంగా ఉండాలని అన్నారు. ఓటర్ నమోదులో అధికారులు నిర్లక్ష్యం వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ధరణి సమస్యలు పరిష్కరించాలి..

మండల స్థాయి తహసీల్దార్లు రిజిస్ట్రేషన్‌లో నమోదులో నిర్లక్ష్యం వహిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. అలంపూరు, వడ్డేపల్లి మండలంలోని అధికారులు వీలైనంత త్వరగా ధరణిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.

నోటీసులు జారీ చేయండి..

ఓటర్ నమోదు శిక్షణ తరగతులకు హాజరుకాని పంచాయతీ కార్యదర్శులకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ పీడీని ఆదేశించారు. వడ్డేపల్లి, ఐజమండలంలోని పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.



ఉండవల్లిలో..

ఈ శిక్షణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ చౌహాన్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీఓ చంద్రకళ , ఆయా మండలాల్లోని ఎంపీడీవోలు, తహసీల్దారులు ,మండల పంచాయతీరాజ్ అధికారులు ,బీఎల్‌వోలు, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాల వీలుగా ఉంటుంది..

జోగులాంబ గద్వాల : రానున్న అసెంబ్లీ ఎన్నికల సామాగ్రి పంపిణీకి గోనుపాడు సమీపంలోని పాలిటెక్నిక్ కళాశాల వీలుగా ఉంటుందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం రానున్న ఎన్నికలకు సంబంధించిన సామాగ్రి నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు గోనుపాడు సమీపంలోని పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి గదులు, పరిసరాలు, ప్రహరీని పరిశీలించారు. డిసెంబర్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమం పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్నందున అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో జరిగే శాసనసభ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి ఈవీఎంలు, వీవీ ప్యాట్లు పంపిణీ, నిల్వ చేయుటకు అనువుగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా అక్కడి రూమ్‌లు , హాల్స్ అన్ని పరిశీలించి భద్రత తదితర వసతులపై అక్కడి అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు అపుర్వ చౌహాన్,



అలంపూర్‌లో..

చీర్ల శ్రీనివాస్, ఎం ఆర్ ఓ నరేందర్ , కళాశాల ప్రిన్సిపాల్ బాలాజీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి ..

అలంపూర్ : అలంపూర్ పట్టణంలో నిర్మించే సమీకృత మార్కెట్ యార్డ్ పనులు వేగవంతం చేసి నిర్మాణ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం అలంపూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్మించే సమీకృత మార్కెట్ యార్డ్ పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రూ.2 కోట్లతో చేపట్టిన సమీకృత మార్కెట్ యార్డ్ పనులలో జాప్యం చేయకుండా వేగవంతం చేసి నాలుగు నెలల్లో పనులు పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీర్లు, మున్సిపల్ కమిషనర్, కాంట్రాక్టర్లను ఆదేశించారు. స్లాబు వేయుటకు రెండు నెలలు పడుతుందని సంబంధిత ఇంజినీర్ కలెక్టర్‌కు వివరణ ఇచ్చారు. అనంతరం గాంధీ చౌక్ నుండి హరిత హోటల్ వరకు 3.50 కోట్ల రూపాయలతో నిర్మించే 80 ఫీట్ల డబుల్ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించారు. రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి డివైడర్, కల్వర్టు పనులు సెప్టెంబర్ లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ప్రసాద్ స్కీం క్రింద నిర్మించిన భవన సముదాయాలను పరిశీలించారు. కళ్యాణ మండపం, అన్నదాన సత్రం, మరుగుదొడ్లు, వాటర్ సప్లై , విద్యుత్ తదితర పనులు సెప్టెంబర్ చివరి వరకు పూర్తి చేయాలని డీఈ, ఏఈలను ఆదేశించారు. 100 పడకల ఆసుపత్రి పనులను, అలంపూర్ చౌరస్తాలో నిర్మిస్తున్న 100 పడకల ఆస్పత్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చీర్ల శ్రీనివాస్, అపూర్వ చౌహాన్, మున్సిపల్ కమిషనర్ నిత్యానందం, ఆర్డీఓ చంద్రకళ, ఈఈ విజయభాస్కర్, తహసీల్దార్ మంజుల, దేవాలయ ఈవో పురేందర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని అధికారంలోకి రాకుండా చూడడమే లక్ష్యం

- హామీలు నెరవేర్చడంలో బీఆర్ఎస్ విఫలం
- సీపీ(ఐ)ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు రమణ
- జిల్లాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి
- జిల్లా కార్యదర్శి ఏ,వెంకటస్వామి

జోగులాంబ గద్వాల : ప్రజా వ్యతిరేక, మతోన్మాద విధానాలు అమలు చేస్తున్న బీజేపీని అధికారంలోకి రాకుండా చూడడమే కమ్యూనిస్టుల లక్ష్యమని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్వి రమణ అన్నారు. గురువారం వడ్డేపల్లి మండలంలోని శాంతినగర్‌లో సీపీ(ఐ)ఎం రాజకీయ శిక్షణా తరగతులను పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జీ.రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్వి రమణ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ హిందూ, ముస్లిం, మైనార్టీల మధ్య ఘర్షణలు పెట్టే విధంగా రాజకీయాలు చేస్తోందన్నారు. మణిపూర్‌లో కుక్కీలు మధ్య ఘర్షణలు పెట్టి ఆ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు. తెలంగాణ, కేరళ, తమిళనాడు వంటి బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాల్లో ఆ రాష్ట్ర ప్రభుత్వాలకు సహకరించకుండా గవర్నర్లను అడ్డం పెట్టుకొని బీజేపీ విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాలను తొలగించి ఎనిమిది గంటల పని విధానం రద్దు చేసేందుకు ప్రయత్నిస్తుందని, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి రైతులకు మనుగడ లేకుండా చేయబోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగుల సంఖ్య పెరిగిందని, స్విస్ బ్యాంక్ నుంచి నల్లధనం తీసుకురావడంలో బీజేపీ విఫలమైందని ఆరోపించారు. దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న బీజేపీకి ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వచ్చేందుకు విపక్షాలు ఇండియా పేరుతో కూటమిని ఏర్పాటు చేశాయని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ డబుల్ బెడ్రూమ్, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి వంటి హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి మాట్లాడుతూ దళిత బంధు పథకంను పారదర్శకంగా అమలు చేయాలని, గృహ లక్ష్మీ పథకాన్ని నిర్వీరామంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని గట్టు, తుమ్మిళ్ల రిజర్వాయర్ల పనులు పూర్తి చేయాలని అన్నారు. నష్టపోయిన సీడ్ పత్తి రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి కళాకారులు పాటలను ఆలపించారు. రానున్న కాలంలో నిర్వహించనున్న కార్యక్రమాలపై చర్చించారు. ఈ సమావేశంలో సీపీ(ఐ)ఎం జిల్లా కమిటీ సభ్యులు రేపల్లే దేవదాస్, పరంజ్యోతి, మద్దిలేటి, జీకే ఈదన్న, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఆశన్న, అల్లి అక్బర్, భీమన్న, అలంపూర్ మండల కార్యదర్శి నరసింహ, విజయ్, మధు, బంగారు రఫీ, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



మజీద్ నిర్మాణానికి ఆర్థిక సాయం



జోగులాంబ గద్వాల : కే.టీ దొడ్డి మండలంలోని గంగన్‌పల్లి గ్రామంలో మైనార్టీసోదరులకు నూతన మజీద్ నిర్మాణానికి ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు . బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సూచనల మేరకు.. ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ విజయ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి బాధ్యతలు పెంచుతుంది : ఎస్పీ



నారాయణపేట టౌన్ : పదోన్నతి బాధ్యతలను పెంచుతుందని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. నారాయణపేట జిల్లా మద్దూర్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న ఎం. రామ్‌చందర్ 1990 బ్యాచ్ ఏఎస్ఐ1 పదోన్నతి పొంది బుధవారం ఎం. రామ్‌చందర్ ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఎన్ .వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎం. రాంచందర్‌కు ఎస్పీ వన్ స్టార్ అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందన్నారు. విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిజాయితీగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిక..



ధరూర్ : మండలంలోని మర్లబీడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు వీరన్నరాజు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు.. వీరిని జెడ్పీ చైర్ పర్సన్ సరిత కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గట్టు కృష్ణ, ఇమ్మానుయేల్, ధరూర్ రవి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గట్టు : మండల కేంద్రంలోని కడియాల బోయ్య నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకురాలు, జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య ఆమె స్వగృహానికి చేరుకొని ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఆమె వెంబడి గట్టు సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణ మూర్తి , కృష్ణ , సత్యనారాయణ , మారెప్ప, ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.



ఫిక్స్డ్ వేతనం రూ. 18వేలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా నాయకులు జీ.వెంకట్రామిరెడ్డి, బాల్‌రామ్



నారాయణపేట టౌన్ : ఆశా కార్యకర్తలకు పారితోషికం పేరుతో ప్రభుత్వం వెట్టి చేయించు కుంటుండటాన్ని నిరసిస్తూ ఫిక్స్ వేతనం రూ. 18,000 చెల్లించాలని డిమాండ్ చేస్తూ నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా నాయకులు జీ.వెంకట్రామిరెడ్డి, బాల్‌రాం మాట్లాడుతూ కరోనా కాలంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలు ఆశా కార్యకర్తలు నిర్వహించాలని అన్నారు. కానీ ప్రభుత్వం కనీస దయ జాలి చూపించకపోవడం దారుణమని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనంరూ.18,000 నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పారితోషికంతో సంబంధం లేని పనులు ఆశలకు అప్పజెప్పవద్దని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు ధర్నా కార్యక్రమం జరుగుతుందని, ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల 26న తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఈ నెల 29న ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ధర్నా చేస్తామని తెలిపారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే సెప్టెంబర్ 11న చలో కమిషనర్ రేట్ నిర్వహి స్తామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా నాయ కులు జోషి ధర్నా కార్యక్రమానికి హాజరై ప్రసం గించారు. ఈ ధర్నాకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు సుజేంద్ర శెట్టి, నారాయణపేట జిల్లా యువ జన కాంగ్రెస్ నాయకుడు ఇర్ఫాన్ మద్దతు తెలిపి ప్రసంగించారు. ఆశా కార్యకర్తల జిల్లా అధ్యక్షు లుబాలమణి అధ్యక్షత వహించారు.అంతకుముందు పట్టణంలో పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ఆదేశాల మేరకు .. నారాయణపేట తహసీల్దార్ ధర్నా శిబిరం వద్దకు చేరుకోవడంతో వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో ఆశాకా ర్యకర్తల జిల్లా కార్యదర్శి గౌరమ్మ నాయకురాలు విజయలక్ష్మి, అనురాధ, జెరినాబేగం, శశికళ, స్వాతి, సత్యమ్మ, జ్యోతి, పెద్ద సంఖ్యలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాన్ని పరిశీలించిన జిల్లా అధికారి

తిమ్మాజిపేట : మండలంలోని సూర్య నాయక్ తండా గ్రామంలో పశు వైద్య సిబ్బంది వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ జివి రమేష్ పరిశీలించారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, ముద్దచర్మ వ్యాధి నివారణ టీకాల ఉపయోగాన్ని రైతులకు వివరించారు. గేదజాతి జఫ్పారాబాది పశువులు రమేష్ అనే గిరిజనవాసి కొనుగోలు చేశారు. దింతో వాటిని జిల్లా అధికారి పరిశీలించి, ఆ జాతి ప్రాముఖ్యతను ఇతర రైతులకు వివరించారు. అనంతరం మండలం కేంద్రంలో నూతన నిర్మిస్తున్న పశువైద్య భవన నిర్మాణాన్ని పరిశీలించారు. అయన వెంబడి పశువైద్య అధికారి శివరాజ్ సిబ్బంది శ్రీనివాసులు, గోపాలమిత్ర జీవన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



యువత స్వయం శక్తితో ఎదగాలి

- ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్



పెద్దకొత్తపల్లి : యువత స్వయం శక్తితో ఎదిగి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ యువతకు సూచించారు. మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలో శివ యాదవ్ అనే యువకుడు తాను నేర్చుకున్న వాటర్ సర్వీస్ షాపును ప్రారంభించాలని కోరగా ఆయన వాటర్ సర్వీస్ ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు తాము ఏ రంగంలో రాణిస్తారో ఆ రంగాన్ని ఎంచుకొని స్వయం శక్తితో ప్రారంభించి తల్లిదండ్రులకు కుటుంబానికి సహాయ సహకారాలు అందించాలని అదేవిధంగా గౌరవంగా బతకడానికి నేర్చుకోవాలని ఆయన యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, దేవుని తిరుమలాపూర్ సర్పంచ్ వి సత్యం, ఎన్ వ ఫౌండేషన్ చైర్మన్ నక్క వేణుగోపాల్ యాదవ్, ఎల్లయ్య, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.